
**రాళ్ళెత్తిన కూలీలకు లేని విలువ రాళ్ళకిస్తే ఆ "రాళ్ళు దేవుళ్ళయితే రాసులు మింగవా?"**



# ఒక దేవుడు పుట్టాడు

జి. శ్యామలత

"ఇన్నారా బాబూ! ఈడ ఎంకటేశ్వర స్వాఁవిఁ గుడి కట్తారంట" అని పలకరించేడు పరదేశి.

* * *

ఆ కొండమీద నిలబడి కిందన స్లోపులో కనబడే ఆ పాతిక ముప్పై గుడిసెలు చూస్తుంటే అవి ఎవరో మనుషులు కాపరా లుండే యిళ్ళలాకాక ఒకేచోట గుంపుగా మొలిచిన కుక్కగొడుగుల్లా కనిపిస్తాయి. ఆరడుగుల మనిషయినా ఆ గుడిసెల్లో ఏ ఒక్కదాన్లోకి వెళ్ళాలన్నా ముక్కుకునో.. మూలుక్కునో మూడడుగులకు కుదించి పోక తప్పదు.

లోపలికి వెళితే వారి ఆస్తి, మట్టి పొయ్యిలు. రెండో.... మూడో మట్టి కుండలు, మట్టిమూకుళ్ళు, జర్మన్ సిల్వరు కంచాలు! గ్లాసులు. అక్కడక్కడ చింకి బట్టల మూటలు కనిపిస్తాయి. అందులో మళ్ళా కాసింత కలిగిన వాళ్ళు కొందరికి క్రొత్తవో.... పాతవో అయిన ఒక్కొక్కటి ట్రంకుపెట్టె, ఓ నులకమంచం లాంటివి కూడా కనబడొచ్చు.

ఇవి కాక ఆ గుడిసెల్లో ప్రతివారికి ప్రాణంఉన్న ఆస్తులు కొన్ని ఉంటాయి. ఎండిన డొక్కలతో కనిపించే ముసిలాళ్ళు కండలు తిరిగిన మగవాళ్ళు, ఆరోగ్యంగా ఉన్న ఆడవాళ్ళు. ఆడా మగా తేడా లేకుండా శరీరంమీద నూలుపోగు ఎరగని చింపిరి తలకాయల పిల్లలు. ఆ ప్రాంతంలో పెద్దదిగా పేరు మోసిన పారిశ్రామిక సంస్థలో కూలీలు. ఆ గుడిసెల్లో ఎక్కువమంది మగవాళ్ళు తెల్లారగట్లలేచి పనులకి పోతే, ఇళ్ళకు చేరేది చీకటి చిక్కనవుతున్న వేళ్ళే

ఆ కొండ దిగువన కూడా చాలా ఇళ్ళు ఉన్నాయి. అవన్నీ ఒకే మూసలో పోసిన పోత విగ్రహాల్లా ఒకే మాదిరిగా ఉన్నాయి. అలవాటు లేనివాళ్ళు అక్కడ ఎవరింటికయినా వచ్చారంటే. వాళ్ళకి కావాల్సిన ఇల్లు అదే అనుకుని మరో ఇంటిలోకి మారి పొరపాటో....గ్రహపాటో అనుకుంటూ బయటకి రావడం అతి మామూలు విషయం. ఆ ఇళ్ళన్నీ వరుసగా ఒకే క్రమంలో, ఒకే ఆకారంలో ఉండి....కొండ పైనుంచి చూస్తే డ్రిల్లు క్లాసులో తెల్లని యూనిఫారాలలో వరుసగా నిలబడిన కాన్వెంటు పిల్లల్లా కనిపిస్తాయి. ఆ ఇళ్ళన్నీ ఆ పారిశ్రామిక సంస్థ కట్టించినవే. ఆ ప్రాంతం అంతా విశాలమయిన రోడ్లతో, కరెంటు దీపాలతో ఊరికి చాలా దూరంగా సముద్రంలో ద్వీపంలాగ ఉంటుంది. గుడిసెల్లో నివసించే చాలామంది ఆడవాళ్ళు ఈ



జి. శ్యామలత

ఇళ్ళల్లో పాచిపనులు చేయడానికి వస్తుంటారు.

ఉద్యోగ ప్రయత్నాల కోసం. మా అన్నయ్యా ఈ ఫ్యాక్టరీలో పనిచేస్తూ ఈ కాలనీలో ఉండడాన్కి ఇక్కడికి రావడం జరిగినా.. నా ప్రయత్నాలేవీ ఫలించక పోవడంతో నాలో ఓ విధమయిన నిస్పృహ అలముకోసాగింధి. పగలల్లా పుస్తకాలతో బోరుకొట్టి సాయంకాలం షైరుకి కొండపైకి వెళ్ళి గడిపే కొద్ది గంటలు నా మనసుకి కాస్త శాంతిని కలిగించేవి. ఆ కొండ మీద కొంత ఎత్తునించి అస్తమించే సూర్యబింబాన్ని చూడ్డం నాకు ఎవరితోనన్నా పంచుకోవాలన్పించేటంత తియని అనుభవం. అలాంటి వేళలప్పుడు ఆ కొండ స్లోపుల్లో తగిలేవాడు పరదేశి. ఆ కాలనీలో కాని, ఆ ప్రాంతంలో కాని పట్టుమని పది నిమిషాలు నేనెవరితో అయినా మాట్లాడానంటే అది పరదేశితోనే.

* * *

"ఇన్నారా బాబూ! ఈడ ఎంకటేశ్వర సాఁవిఁ గుడి కడ్తారంట" అని పలకరించేడు పరదేశి. నేనేం మాట్లాడకపోతే అతనే చెప్పాడు.

"కొండపైన జాగా ఎవురో మారాజులు కొన్నారంట బాబూ! ఎంత పున్నెం సేసుకున్నారో ఈ జలమలు .... కొండ మీద సామి .... సామి పాదాల కాడ మావూఁను" అన్నాడు పరదేశి గొంతులో భక్తి పారవశ్యంతో.

"అయితే ఈ ప్రాంతం అంతా సందడిగా వుంటుదన్నమాట ఇహ మీదట" అన్నాను.

"మరే బాబు. నాకూ బోలెడంత కాలక్షేపం పది మందినీ పోగేసి బజన పాటలు పాడతా గడిపెయ్యొచ్చు."

"నీకు భజన్లూ తత్వాలు వచ్చా?" అన్నాను కేవలం కాలక్షేపానికే.

జవాబుగా నేను అవునని చెప్పడానికి సాహసించే లోపుగా ఒక్కసారి శ్రుతిలోకి వెళ్ళిపోయి మూడు పాటలు పాడేశాడు పరదేశి.

"గుడి కడితే చేరే జనం వేరు. నిన్ను రానిస్తారా?" అన్నాను.

"అళ్ళెవరో రానిచ్చేదేటి బాబూ-గుడంటే దేవుఁడిల్లు. దేవుఁడింటి కెల్లొద్దన్నోళ్లకి కల్లుపోవా?"


అలా పరదేశి కలలుకంటూ ఉండగానే కేలండర్‌లో ఆరు కాగితాలు తిరిగిపోయాయి. కోవెల నిర్మాణం చురుకుగా సాగింది. చూస్తుండగానే గోడలు లేచాయి. ఆలయ మంటప నిర్మాణం జరిగింది. చుట్టూ ప్రహరీ కట్టేశారు. ఇప్పుడు పరదేశీ, నేనూ కొండకి సగం ఎత్తున ఖాళీగా వుండిపోయిన మూలను ఒక బండరాయి దగ్గర ఒకరి కొకరం తారసపడుతున్నాం.

"ఏమిటి పరదేశీ అలా పరధ్యానంగా ఉన్నావు?" అంటూ పలుకరించా నొకరోజున.

"మా కోడలు నీల్లాడింది గదా బాబూ, ఆ యమ్మికి పొద్దుటేల కాణ్ణించి నెప్పులు బాబూ. కాలనీ ఆస్పతి కెల్లి మంతరసానమ్మని పిల్సుకొత్తే ఈ రేతిరో.. రేప్పొద్దుటాలో పెసవం ఔద్దని సెప్పిందండి."

"అలాగా, పాపం మరో ఆడదిక్కు లేదు కాబోలే మీ యింట?"

"అన్నిటికీ ఆ యంకటేశ్వరస్వావేఁ దిక్కు బాబూ. మా బతుకులకి అన్నీ పద్ధతి




ఉప్పొంగి పొంగే శక్తి!

పెరిగే పాపకు ఎంతపెపో, ఎంతెంతపెపో ఆడుకునే శక్తి ఉంది. ఆశక్తి యొక్క రహస్యం ఏమిటో తెలుసా, నిజంగా ఆరోగ్యాన్ని పెంపొందిస్తూ అన్ని వయసుల వారికీ తగిన పోషణనిచ్చే టానిక్ అల్బో-సాంగ్. దీనిలో ఉన్న ఖనిజాలతోనూ, మూలికల సారంతోనూ ఆహారానికి అనుబంధంగా పనిచేస్తుంది.

అల్బో-సాంగ్

జీర్ణశక్తిని, శక్తినీ పెంపొందిస్తుంది.

కుటుంబానికంతటికోసం ఎకానమీ ప్యాక్ కావాలని మీడీలర్‌ని అడగండి

జె. అండ్ జె. డిషేన్ లేబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్
హైదరాబాద్-500 001
శాఖలు: బొంబాయి . ఢిల్లీ . కాన్పూర్

## తెల్ల మచ్చలు

మా స్వస్తికా బూటి తెల్లమచ్చ రంగు సమూలంగా త్వరితగతిని మామూలుగా మార్చును. 2 నెలలకు ఒక సీసా ఉచితంగా ఇవ్వబడును.

## తెల్ల వెంట్రుకలుండవు

పీగడడం మాకు ఇష్టంలేదు. కాని మా "కేష్‌రంజన్" ఆయుర్వేదిక్ పెంటెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్ల వెంట్రుకలను నల్లవిగా మార్చి అటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపు వృద్ధి పరచును. లాభం పొందినవారు 1000 పైగా మాకు వ్రాసియున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. దర రు. 12|-.

SHYAM AYURVED BHAVAN (S-5)

P.o. Katri Sarai (Gaya)



## ఉబ్బసానికి మూలిక

ఉబ్బసాన్ని తగ్గించే మూలిక ఒకటి రాజస్థాన్ వాస్తవ్యులు స్వర్గీయ శ్రీ శంభునాథ్ గారిమనుమడు శ్రీ కేశవ మోహన్ లాల్ చే (పేదవారికి) పంచి పెట్టబడుతున్నది.

ఈ మూలికను ఒక సన్యాసి శ్రీశంభునాథ్‌కు ఇచ్చారు. 40 సంవత్సరాలకు పైగా ఆయన ఉచితంగా పంచిపెట్టారు. ఆయన నిస్వార్థ సేవకు మెచ్చి ప్రభుత్వం పింఛను ఇచ్చింది. ఈ సత్కార్యాన్ని తన మనుమనికి అప్పగించి ఆయన సన్యాసి ఆశ్రమము స్వీకరించెను. ఇప్పుడు ఆయన మనుమడు ఈ కార్యభారాన్ని కొనసాగిస్తున్నారు. అయితే భాగ్యవంతులకు ఈ సత్కార్యానికి విరాళ మీయవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నారు. అనేకమంది ఉబ్బసం రోగులు దీర్ఘకాల వ్యాధి-పీడితులుకూడా ఈ మూలిక మూడు మోతాదులు సేవించి ఉపశమనంపొందారు. రోగులు ఈమూలిక కోసం ఇంగ్లీషులోమాత్రమే వ్రాయండి.

శ్రీ కేశవ మోహన్ లాల్

6. హరలాల్ దాస్ లేన్,

(జోరాబగన్ పార్క్) కలకత్తా-6.


పెకారం జరగాలంతే యేలాగొద్ది బాబయ్యా. కుయ్యో.... మొర్రో అని గోల యినబడితే పక్క గుడిసెల్లో నుండేటోళ్ళు కుంచేపు తిట్టుకున్నా కడకి సాయం ఒత్తారండి."

"ఏవైనా మందులూ అవీ కావాలంటే చెప్పు. నా స్నేహితు డొకడికి షాపుంది; తెచ్చిస్తాను!" అని ఆఫర్ చేశాను.

"మా యసుమంటోళ్ళకి మందులూ అయ్యీ అవుసర ముండదండి. సావైనా, పుటకైనా అంతా ఎండలాగా వానలాగా అయిపోవడమే బాబూ."

పరదేశి మాటల్లో "సహజ మార్గం" అందరికీ సాధ్యపడి అలవడితే ఎన్ని వృత్తులు ప్రపంచంలో తావు లేకుండా పోతాయో! మళ్ళీ ఎంతమంది నిరుద్యోగులు బయల్దేరుతారో అని సరదాగా లెక్కలు కట్టుకుంటూ ఇంటికి చేరాను.

* * *

మరుసటి రోజు హోరున వర్షంపడి నేనెక్కడికీ కదల్లేదు. ఆకాశవాణివారు ప్రత్యేక తుఫాను హెచ్చరికలు చేసేరు. జాలర్లని సముద్రం మీద వేటకి పోవద్దని సముద్ర తీరంలో నివశిస్తున్నవాళ్ళని ఖాళీచేసి సురక్షితమయిన ప్రాంతాలకి తరలి పొమ్మని పదేపదే హెచ్చరించారు. అంత వాన రోజున కూడా నాకు సంతోషం కలిగించే ఇంటర్వ్యూ లెటర్ రావడంతో మర్నాడు పొద్దుటే బయల్దేరి ఆ కార్యక్రమం అంతా చూసుకుని సాయంకాలం ఇంటికొచ్చాను హుషారుగా. ఇంటర్‌వ్యూ బాగా చేసేను.

కొండ మీద వెంకటేశ్వరస్వామి విగ్రహాన్ని శాస్త్రోక్తంగా ప్రతిష్ఠించడం కోసం ఎవరో తేజస్వి స్వాములవారు వచ్చేరని, విగ్రహ ప్రతిష్ఠాపన చాలా వైభవంగా జరిగిందని చెప్పింది మా వదిన. ఊళ్ళో పెద్దలందరూ వచ్చేరుట. మా అన్నయ్య పని చేస్తున్న కంపెనీ జనరల్ మేనేజరు, మేనేజింగు డైరెక్టరు, ఛీఫ్ అకౌంట్స్ ఆఫీసరు మొదలైన వి. ఐ. పి. లు వారి వారి శ్రీమతులతోసహా పట్టు బట్టలతో స్వామి విగ్రహ ప్రతిష్ఠోత్సవం తిలకించడానికి విచ్చేసి, తొలి అర్చనలు ఘనంగా చేయించేరట. నా ఇంటర్‌వ్యూ సరిగా జరగ్గాలని, ఆ వుద్యోగం నాకు రావాలని తనూ ఆ శుభ సందర్భంలో స్వామికి టెంకాయకొట్టి అమ్మవారికి కుంకుమపూజ చేయించానంటూ ప్రసాదం యిచ్చింది. దేవుడి గుడివేపు నన్ను తిప్పి నమస్కారం చేయించి ప్రసాదం మింగమంది.

### టొమేటో ఆమ్లెట్

కావలసినవి : శనగపిండి-ఒక కప్పు, మైదా-ఒక కప్పు, బియ్యపిండి-ఒక కప్పు, టొమేటోలు-మూడు, వుల్లిపాయ-ఒకటి, పచ్చికారం, ఉప్పు తగినంత, పచ్చిమిర్చి-రెండు.

చేయవలసిన విధానం : ఉల్లిపాయ, టొమేటోలు, పచ్చిమిర్చి సన్నని చక్రాలుగా తరిగి పెట్టుకోవాలి. మూడు పిండ్లూ ఒక గిన్నెలో వేసి కారం, ఉప్పు వేసి గరిటె జారుగా నీళ్ళుపోసి కలిపి, తరిగిన ముక్కలు కలిపి, పెనంపై ఒక చెమ్చా నూనె వేసి కాగాక దోసెలుగా పోసుకుని రెండువైపులా కాల్చి తీసుకోవాలి. ఇవి చాలా రుచిగా, చూడటానికి ఆకర్షణీయంగా ఉంటాయి.

—వల్లిశ్రీ నాగరాజు

గుడిలో గంటలింకా మ్రోగుతూనే వున్నాయి. వాతావరణంలో తడితగ్గి ఈదర గాలులు మాత్రం వున్నాయి. పగలంతా ఇంటర్‌వ్యూ కెళ్ళిన ఆఫీసులో టెన్షన్ అనుభవించిన నా ప్రాణానికి ఒక్కసారి ఆ చల్లగాల్లో తిరగాలనే ఉద్వేగం ప్రారంభం అయింది.

'చలిగాల్లో ఎక్కువ సేపు తిరక్కు బాబూ' అంటూ కాఫీ ఇచ్చి సాగనంపింది వదిన, క్వార్టర్సు గేటుదాకా వచ్చి.

* *

కొండ సహం ఎక్కుతూ వెనక్కు తిరిగి అలవాటుగా చూసే దృశ్యాలు, కాన్వెంటు పిల్లల్లాంటి కాలనీ, దానికొక్కంచెం మీదుగా కుక్క గొడుగుల్లా చిందర వందరగా కట్టుకున్న గుడిసెలూను. ఆ సాయంత్రం కొండ ఎక్కుతూనే ఏదో భీతావహమైన కొత్త వాసనని నా కళ్ళూ కాళ్ళూ ముందు పసిగట్టాయి. ఎక్కవలసినంత ఎత్తు ఎక్కకుండానే అక్కణ్ణించి చూడవలసిన దృశ్యాల్లో ఏదో లోపం కనబడిపోయింది.

"గుడిసెలన్నీ యేమయిపోయాయి?

పరదేశి ఏమయిపోయాడు?

వాళ్ళంతా రాత్రికి రాత్రి ఎలా లేచిపోయారు?"

పరదేశి కొడలు ప్రసవమైందా.... ఆ

చంటి గుడ్డును తీసుకుని .... ఎక్కడికి పోయారు వాళ్ళు?

ఈ ప్రశ్నల్తో ఏదో చెప్పరాని బాధ కలిగి కొండ ఎక్కడం చాలించి దూరాన కాలనీ అవతల మర్రిచెట్టుకింద చేరిన జన సందోహంలో ఎక్కడో వోచోట పరదేశి కనబడకపోతాడా అని. అదీ ఒక పని లాగే అనిపించి బయలుదేరాను.

నా ఎదురుగా గుడిసెలు వుండవలసిన స్థానంలో నేలమట్టమయిన మట్టిగోడలు, చెల్లాచెదురయిన తాటి ఆకులు, నా కాళ్ళు మరి కదలనని మొండికేశాయి. నా మనసులో అలజడి ప్రారంభం అయింది.

"ఎలా జరిగింది ఇది?" నా మనసు నన్నే నిలదీస్తున్న ప్రశ్న.

పనులు ముగించుకుని కూలీలు కిందికి దిగుతున్నారు.

పరదేశి తాతకోసం నా మనసు ఆక్రోశిస్తూంది.

ఎక్కడికి వెళ్ళారు వీళ్ళంతా?

ఏమయిపోయి ఉంటారు పిల్లలతో, వృద్ధులతో?

ఎవరు చేశారీ ఘోరం?

ఎవరీ కిరాతకులు?

ఎవరీ నరరూప రాక్షసులు?

నా గుండె తెగి రక్తం బొట్లు బొట్లుగా రాలుతున్నంత బాధగా వుంది నాకు. ఆ దృశ్యం నా మనసుని కకావికలు చేసింది. మరింక ఆగలేకపోయాను. దగ్గరికి వచ్చిన కూలీని నిలేసినట్టుగా అడిగాను:

"ఏమిటిదంతా?" అని.

ఆ కూలీ కళ్ళలో బాధ కదలాడింది. పచ్చిగా వున్న గాయాన్ని కెలికిన బాధ.

"ఏం సెప్పమంటారు బాబూ! ఆ వయపులోని కెల్లడానికి మెట్లు కట్టారా? కిందికి దిగడానికి ఈ వయిపున మెట్లు కట్టాలంట బాబూ. మెట్లు కట్టే దారిలోనే ఈళ్ళ ఇళ్ళు వున్నాయని. ఇళ్ళన్నీ ఖాళీ సేయమని ఆ గుడి కట్టిస్తున్న బాబుగోరొచ్చి నాలుగు రోజులనాడు సెప్పినారయ్యా!

"ఉన్న పలంగా పిల్లా పాపల్తో ఏడికెల్తాం? పది రోజులు గడువిమ్మని ఆళ్ళు సానాసేపు బతిమ లాడారండి. ఆ గుడిసె లోల్లందరూ ఎంత మొరబెట్టి మొత్తుకున్నా ఆ బాబు ఇనుకున్నాడు కాదండి. ఇయాల అందరూ పనుల్లోకి ఎల్లిపోయాక ఆ బాబు పేద్ద బుల్‌డోజెరు బండి తీసుకొచ్చి ఈ గుడిసెల్ని తొక్కిచ్చేసి.... నేలమట్టం సేసేసినారండి. అయ్యో - గోరం జరిగిపోనాదండి.

"ఇయాల పొద్దుట, అక్కడ సిన్న కొట్టుడు సోములోరు యిగ్రహం పెతిష్ఠ జేసే యాలకి తల్లి కడుపులోంచి బూమ్మీద బడ్డాడండి. ఆ యమ్మి పెరెవిటి ఊల్లో రైలు టేశను కాడ ఆడి సెల్లెలుండని. దాన్ని తోలుకు రాడానికి యెల్నాడండి. నెప్పుల్తో కోడలు పాణం సాలొస్తుందని దాని మావ పర్దేశి తాత మంతరసాన్ని పిల్సుకు రాడాని కెల్లినాడండి. ఆ యమ్మ కనలేక బాదబడతా వుంటే ఈ బుల్‌డోజెరు బండి ఆ గుడిసె మీనకి తిప్పారండి. పసిపిల్లోడు బూమ్మీదబడి కుయ్యో మన్నాడండి. గుళ్ళో జేగంట వోగిందండి బుల్‌డోజేరు గుడిసె మీన కెక్కేసిందండి. పచ్చిపురుటాలు నెత్తురు ముద్దని గుడిసెలో వొగ్గేసి "ఏటీ వుప్పెన" అంటూ గుడిసె లోంచి బైలికొస్తప్పుడికి గుడిసె నేలమట్టం అయిపోనాదండి.

"ఆ ముసులోడు పర్దేశి నిన్న రేత్రంతా గుడి తలుపుకాడ చెక్క బజనతో జాగారం సేసి దేవుణ్ని నమ్ముకొంద్రా........యదవల్లారా అని కూలోళ్ళందర్నీ పోగోసి కూకుండబెట్టాడండి. ఇయాల ఆడు తిట్టని తిట్టు, పెట్టని శాపం నేదండి. ఆయన్ని సూసి మా పేగులు నోట్లో కొచ్చినంత బాద కలిగిందయ్యా. మా పేదోల్లంటే బగమంతుడికి కూడా జాలి లేదయ్యా. దేవుడు పేరుజెప్పి ఇంతేసి అన్నేయాలు, గోరాలు సేత్తన్నారండి" అంటూ కళ్ళ నీళ్ళతో వివరించాడు ఆ కూలీ.

అంత కష్టంలోవున్న పరదేశిని పరామర్శించే ధైర్యంలేక రేపటి బాధ్యతలకి తలవంచడానికి వీలుగా చలిగాల్లో అట్టేసేపు తిరక్కుండా యింటిదారి పట్టాను. ★


# ఫిల్మ్ క్లబ్ [సినీ పజిల్ నెం.3]

## (విజయ సాహితి అనుబంధ సంస్థ)

## రు. 40,000 లు గెలుపొందండి !

ఆల్ కరెక్టుకు రు. 25,000లు, 1, 2 తప్పులకు రు. 10,000లు, మెరిట్ ప్రైజ్ రు. 5,000లు

మెరిట్ ప్రైజ్ : మొదటి 5 ప్రశ్నలు ఆల్ కరెక్టుకు రు. 2,500లు. చివరి 5 ప్రశ్నలు ఆల్ కరెక్టుకు రు. 2,500లు బహుమతులు ఇవ్వబడును.

1 ఎంట్రీ రు. 1-00, 6 ఎంట్రీలు రు. 4-00, 25 ఎంట్రీలు 15-00

ముగింపు : 21-11-77 కి సొల్యూషన్ : 27-11-77 జ్యోతి డైలీలో

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1 | | | మ | న | సు | లు |
| 2 | | | మ | న | సు | లు |
| 3 | | | మ | న | సు | లు |
| 4 | | | మ | న | సు | లు |
| 5 | | | మ | న | సు | లు |
| 6 | | | రా | ము | డు | × |
| 7 | | | రా | ము | డు | × |
| 8 | | | రా | ము | డు | × |
| 9 | | | రా | ము | డు | + |
| 10 | | | రా | ము | డు | × |

నిబంధనలు : 1. ప్రక్క గడులలో పది తెలుగు చిత్రాల పేర్లు అసంపూర్తిగా ఇవ్వబడినవి. మీరు ఊహించని వరుస క్రమంతో ఆ పది చిత్రాల పేర్లు వరుసగా వ్రాసి పంపండి. 2. ఎంట్రీ ఫీజు M. O. ద్వారాగాని, క్రాస్ చేయని I. P. O. ద్వారాగాని పంపుతూ M. O. రశీదు తప్పక జతపర్చాలి. 3) రశీదు లేని ఎంట్రీలు ముగింపు తేది దాటిన తరువాత చేరు ఎంట్రీలు పోటీకి తీసుకోబడవు. 4) ఒకరే ఎన్ని ఎంట్రీలు అయినా పంపవచ్చును. ఎన్ని బహుమతులు అయినా గెలుపొందవచ్చును. 5) మేనేజిమెంటువారిదే తుది నిర్ణయం. 6) స్టేట్ బ్యాంకు లాకరులో సీలు చేయబడి గ్రామాధికారుల సమక్షంలో తెరువబడే కీ సొల్యూషన్ వరుస క్రమంతో సరిపోలని ప్రతిమాట ఒక తప్పుగా లెక్కించబడును. 7) విజేతల లిస్టుకు పోటీ నెం-4 ఎంట్రీలకు 40 పైసల స్టాంపులు పంపండి. 8) మీ ఎంట్రీలు, M. O. లు

FILM CLUB, MANDAPETA, E.G.Dt కు పంపండి.